DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 15-02-2026

## పస్రా-తాడ్వాయి మధ్యలో ట్రాఫిక్ జామ్..!!

- అడవిలో రాత్రి ప్రయాణికుల అవస్థలు,,,
- ఇసుకలారీలె కారణమని ప్రయాణికులు ఆరోపనలు,,,
- గంటల తరబడి వాహనాలు నిలిచి ఇక్కట్లు,,,
- పోలీసుల చొరవతో ట్రాఫిక్ క్లీయర్,,,,
- మేడారానికి కొనసాగుతున్న బసులు,,,

5














# రమణీయం
# రామప్ప వైభవం

- 1213లో గణపతిదేవుడు కాలంలో నిర్మాణం
- రేచర్ల రుద్రుడు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం
- శిల్పి రామప్ప పేరు మీదుగా ఆలయానికి పేరు
- హైదరాబాదు నుంచి సుమారు 200 కి.మీ దూరంలో వరంగల్ నుండి
- అతి సమీపాన 70 కి.మీ లో ఆలయం

2

- 2021 జూలై 25న యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా
- కాకతీయ కళా వైభవానికి కిరీట మణిగా నిలిచిన రామప్ప దేవాలయం...

## కాకతీయ కళా కిరీటం రామప్ప దేవాలయం



గర్భగుడిలో రామలింగేశ్వర స్వామి కొలువై భక్తులకు కరుణాకటాక్షాలు కురిపిస్తున్న పుణ్యక్షేత్రం...శిల్పి పేరుమీదుగా ప్రఖ్యాతి పొందిన అరుదైన ఆలయం... ప్రపంచ వారసత్వ హోదా దక్కించుకున్న తెలంగాణ గర్వకారణం...కాకతీయుల కళా వైభవానికి శాశ్వత చిహ్నంగా నిలిచిన రామప్ప దేవాలయం మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. నక్షత్రాకార నిర్మాణంతో ఎత్తైన పీఠంపై అద్భుతంగా వెలసిన ఈ శివక్షేత్రం...తేలే ఇటుకల సాంకేతికత, సాండ్‌బాక్స్ పునాదులతో శతాబ్దాల కాలాన్నీ తట్టుకుని నిలిచిన ఈ అద్భుత కట్టడం శిల్పకళా నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తోంది. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదాతో రామప్ప ఖ్యాతి అంతర్జాతీయ స్థాయికి చేరి, పర్యాటకులను, భక్తులను సమానంగా ఆకర్షిస్తోంది.

డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :

## మేడారంలో కడియం, కౌన్సిలర్ల మొక్కులు...!!

- సమ్మక్క-సాయలమ్మలకు చీరె,,సారె సమర్పన,,,,
- మున్సిపల్ ఎన్నికల్లో గెలిసి నందుకు మొక్కులు సమర్పన
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం,,, 13 కౌన్సిలర్లు,,,

7



## జనగామ ప్రేరణ తో... ప్రోత్సాహం

- విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులు కావాలి
- విద్యార్థులు లక్ష్యాలను నిర్ధారించుకొని కష్టపడి చదవాలి
- విద్యతో పాటు ఆరోగ్యము ముఖ్యమే
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

6









# రమణీయం రామప్ప వైభవం

## కాకతీయ కళా కిరీటం రామప్ప దేవాలయం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత ములుగు జిల్లా వెంకటాపూర్ మండ లంలోని పాలంపేట గ్రామ సమీపంలో ఉన్న రామప్ప దేవాలయం 13వ శతాబ్దపు కాకతీయ కళా వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది. 1213లో గణపతి దేవుడు కాలంలో రేచర్ల రుద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించాడు ఆలయానికి శిల్పి రామప్ప పేరు మీదు గా పిలవడం ప్రత్యేకతగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుండి 20020 కిలోమీటర్ల దూరంలో, వరంగల్ పట్టణానికి 70 కిలోమీటర్ల దూరంలో ఈ దేవాలయం కలదు.

### శిల్పి పేరు మీదుగా రామప్ప దేవాలయం

రామప్ప శిల్పి పేరు మీదగా ఉన్న ఈ దేవాలయంను రామలింగేశ్వర దేవాల యం అని కూడా పిలుస్తారు. విశ్వబ్రా హ్మణ శిల్పుల పనితనానికి అద్దం పట్టే దేవాలయంలో ఎనలేని శిల్ప సంపద సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తుంది.

### రామప్పకు యునెస్ కు గుర్తింపు

కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరం లో రామప్ప దేవాలయాన్ని వారసత్వ కట్టడం గా గుర్తించడం కోసం యునె స్కోకు ప్రతిపాదనను పంపించ డం జరిగింది. ప్రపంచవ్యాప్తం గా 2005 కట్టడాలు తెలుసుకో వారసత్వ గుర్తింపు కోసం పోటీ పడగా 2021 జులై 25న రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ హోదా దక్కింది. యునెస్కో హెరిటేజ్ కమిటీ సమావేశా లలో యొక్క దేశాల ప్రతినిధులు ఓటిం గ్ ప్రక్రియలో పాల్గొనగా 17 దేశాల వారు రామప్ప దేవాలయానికి అనుకూ లంగా ఓటు వేసి గుర్తింపునిచ్చారు. రామప్ప దేవాలయానికి 2021 లో యునెస్కో గుర్తింపు రావడంతో ప్రపంచ వ్యాప్తంగా ఈ ఆలయం ప్రచారం జరు గుతుంది. రామప్ప దేవాలయంలో అశే ష శిల్ప సంపద ఉండడంతో పర్యాట కులను, శివ భక్తులను ఆకర్షిస్తుంది. దేవాలయ నిర్మాణం నక్షత్ర ఆకారంలో ఎత్తైన పీఠంపై నిర్మించబడి ఉంది. ఈ ఆలయం నిర్మాణంలో పైకప్పు నీటిపై తేలే ఆడే ఇటుకలతో నిర్మించబడి ఉండడం ఒక ప్రత్యేకతగా చెప్పవచ్చు.

### రామప్పలో అశేష శిల్ప సంపద

రామప్ప గుడి ఆలయ నిర్మాణంలో చిత్ర కౌశలం శిల్పకళా నైపుణ్యం వర్ణించనలవికానివి. ఈ శిల్పకళా చాతు ర్యం ఇన్నేళ్లు గడిచినప్పటికీ సూపర్లకు అమిత ఆనందాన్ని కలిగిస్తుంది.రామప్ప గర్భాలయంలో రామలింగేశ్వర స్వామి కొలువై ఉన్నారు. స్తంభాలపై నాట్య భంగిమలు మదాలసిక, నాట్య కత్తెల విగ్రహాలు, సొమ్ముల అలంకరణ త్రిబం గి నాట్య భంగిమలు శిల్పకారుల సమూ హితులను చేస్తున్నాయి. దేవాలయం లోని రాతి స్తంభాలపై చెక్కిన నాట్య భంగిమలు మృదంగాది వాక్యములు అనేక రకం లేని వాద్యముల రేఖలు చిత్రించబడి ఉన్నాయి జయాపసేనాన్ని రచించిన నృత్య రత్నావళిలో ఉదయించిన నాట్య శిల్పమంతా రామ ప్ప గుడిలో తునికి సలాడుతూ ఉంది. దేవాలయం లోపలి భాగంలో స్త్రీలు మధ్యలో వాయిస్తుండగా వివిధ భంగిమ లలో నృత్యం చేస్తున్న అనేకమంది ఆటకత్యల శిల్పాలు కనిపిస్తాయి. రామాయణ మహాభారత ఘట్టాలు చాలా అద్భుతంగా చెక్కబడ్డాయి.

### దేవాలయం చుట్టూ 500 మీటర్లు బఫర్ జోన్

యునెస్కో గుర్తింపు పొందిన అనంత రం రామప్ప దేవాలయం చుట్టూ 500 మీటర్ల విస్తీర్ణాన్ని బఫర్ జోన్ గా గుర్తించారు. ఈ ప్రాంతంలో అనుమ తులు లేకుండా భవనాల నిర్మాణాలపై ఆంక్షలు విధించారు. 100 మీటర్ల వరకు ఇప్పుడున్న నిర్మాణాలు తప్ప కొత్త వాటిని నిర్మించరాదు. 300 మీటర్ల వరకు కేంద్ర పురావస్తు శాఖ ఎన్ఓసి తీసుకోవాల్సి ఉంటుంది. 500 మీటర్ల వరకు జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి చేశారు. భూమట్టం నుంచి పది మీటర్ల కంటే ఎక్కువ ఎత్తుకు నిర్మాణాలు చేపట్టరాదు.

### నిర్మాణంలో సాండ్ బాక్స్ టెక్నాలజీ

దేవాలయం నిర్మాణంలో ఆరోజుల్లోనే సాంకేతికతను జోడించారు. పునా దులలో సాండ్ బాక్స్ సాంకేతికను ఉపయోగించడం వల్ల ఎనిమిది సంవ త్సరాల క్రితం నాటేదైనా నేటికీ భూకం పాలను తట్టుకొని చెక్కుచెదరకుండా నిలబడి ఉంది. కాకతీయ రాజులు రామప్ప దేవాలయం సమీపంలో రామప్ప సరస్సును నిర్మించి ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఆలయ మండపంలో వెలుతురు గర్భాలయంలో కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండడం ఆనాటి సాంకేతిక ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు.

## భక్తులకు సౌకర్యాలు పూర్తి

### భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలి

### ఈవో బిల్లా శ్రీనివాస్

మహాశివరాత్రి ని పురస్కరించుకొని రామప్ప దేవాలయంలో భక్తుల కోసం సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఈవో బిల్లా శ్రీనివాస్ డిడి 9 వార్తకు తెలిపారు. భక్తుల కోసం క్యూ లైన్లు, చలువ పందిర్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించామని ఆయన పేర్కొన్నారు. శివరాత్రి రోజున ఉదయం నుండి ప్రత్యేక పూజలు జరుగుతాయని, రాత్రి 10 గంటలకు శివపార్వతుల కళ్యాణం జరుగుతుందని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. భక్తుల రవాణా సౌకర్యం కోసం హనుమకొండ నుంచి ఆర్టీసీ వారు బస్సులు ఏర్పాటు చేశారని అన్నారు.

### రామప్ప ఆలయ పునర్నిర్మాణం

ప్రపంచ ప్రఖ్యాతిగాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయ పరిసరాలలో శిధిలావస్థలో ఉన్న కామేశ్వరాలయాన్ని ఆర్కియాలజీ అధి కారులు ప్రజల క్రితం పునరుద్ధరణ పేరుతో తొలగించారు. పురావస్తు అధి కారులు సౌండ్ బాక్స్ టెక్నాలజీ ఉప యోగించి పునర్నిర్మాణ పనులు చేపడు తున్నారు. సుమారు 25 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల అభివృద్ధి పురాతన కట్ట డాల పునరుద్ధరణ సౌకర్యాలను మెరు గుపరచడం తదితర చర్యలు చేపడు తున్నారు. ఆలయ ప్రాకార పనులను కూడా చేపట్టారు గతంలో భారీ వర్షాలకు కూలిపోగా ఇప్పటికే శిథిలా వస్థకు చేరిన మొత్తం గోడను తొలగించి పటిష్టంగా నిర్మించే పనులు ప్రారంభిం చారు.

### రామప్పలో 250 మంది పోలీసుల భారీ బందోబస్తు

15,16వ తేదీలలో రామప్ప సరస్సు బోటింగ్ నిలుపుదల మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామప్ప సరస్సు వద్దకు పోవడం బోటింగ్ నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బలగాలతో ములుగు జిల్లా ఎస్పీ బందోబస్తు నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. బందోబస్తుగాను ఒక ఎస్పి ఒక డిఎస్పి 5 సిఐలు 15 మంది ఎస్సైలు 250 మంది పోలీసు సిబ్బంది విధులు చేపట్టనున్నారు.





# రమణీయం రామప్ప దేవాలయం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని పాలంపేట గ్రామ సమీపంలో ఉన్న రామప్ప దేవాలయం 13వ శతాబ్దపు కాకతీయ కళా వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది. 1213లో గణపతి దేవుడు కాలంలో రేచర్ల రుద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించాడు ఆలయానికి శిల్పి రామప్ప పేరు మీదుగా పిలవడం ప్రత్యేకతగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుండి 20020 కిలోమీటర్ల దూరంలో, వరంగల్ పట్టణానికి 70 కిలోమీటర్ల దూరంలో ఈ దేవాలయం కలదు. శిల్పి పేరు మీదుగా రామప్ప దేవాలయం

రామప్ప శిల్పి పేరు మీదగా ఉన్న ఈ దేవాలయంను రామలింగేశ్వర దేవాలయం అని కూడా పిలుస్తారు. విశ్వబ్రాహ్మణ శిల్పుల పనితనానికి అద్దం పట్టే దేవాలయంలో ఎనలేని శిల్ప సంపద సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తుంది.

**రామప్పకు యునెస్ కు గుర్తింపు**

కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరంలో రామప్ప దేవాలయాన్ని వారసత్వ కట్టడం గా గుర్తించడం కోసం యునెస్కోకు ప్రతిపాదనను పంపించడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా 2005 కట్టడాలు తెలుసుకో వారసత్వ గుర్తింపు కోసం పోటీ పడగా 2021 జులై 25న రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ హోదా దక్కింది. యునెస్కో హెరిటేజ్ కమిటీ సమావేశాలలో యొక్క దేశాల ప్రతినిధులు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనగా 17 దేశాల వారు రామప్ప దేవాలయానికి అనుకూలంగా ఓటు వేసి గుర్తింపునిచ్చారు. రామప్ప దేవాలయానికి 2021 లో యునెస్కో గుర్తింపు రావడంతో ప్రపంచవ్యాప్తంగా ఈ ఆలయం ప్రచారం జరుగుతుంది. రామప్ప దేవాలయంలో అశేష శిల్ప సంపద ఉండడంతో పర్యాటకులను, శివ భక్తులను ఆకర్షిస్తుంది. దేవాలయ నిర్మాణం నక్షత్ర ఆకారంలో ఎత్తైన పీఠంపై నిర్మించబడి ఉంది. ఈ ఆలయం నిర్మాణంలో పైకప్పు నీటిపై తేలే ఆడే ఇటుకలతో నిర్మించబడి ఉండడం ఒక ప్రత్యేకతగా చెప్పవచ్చు.

**దేవాలయం చుట్టూ 500 మీటర్లు బఫర్ జోన్**

యునెస్కో గుర్తింపు పొందిన అనంతరం రామప్ప దేవాలయం చుట్టూ 500 మీటర్ల విస్తీర్ణాన్ని బఫర్ జోన్ గా గుర్తించారు. ఈ ప్రాంతంలో అనుమతులు లేకుండా భవనాల నిర్మాణాలపై ఆంక్షలు విధించారు. 100 మీటర్ల వరకు ఇప్పుడున్న నిర్మాణాలు తప్ప కొత్త వాటిని నిర్మించరాదు. 300 మీటర్ల వరకు కేంద్ర పురావస్తు శాఖ ఎన్ఓసి తీసుకోవాల్సి ఉంటుంది. 500 మీటర్ల వరకు జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి చేశారు. భూమట్టం నుంచి పది మీటర్ల కంటే ఎక్కువ ఎత్తుకు నిర్మాణాలు చేపట్టరాదు.

**రామప్పలో అశేష శిల్ప సంపద**

రామప్ప గుడి ఆలయ నిర్మాణంలో చిత్ర కౌశలం శిల్పకళా నైపుణ్యం వర్ణించనలవికానివి. ఈ శిల్పకళాచాతుర్యం ఇన్నేళ్లు గడిచినప్పటికీ సూపర్లకు అమిత ఆనందాన్ని కలిగిస్తుంది. రామప్ప గర్భాలయంలో రామలింగేశ్వర స్వామి కొలువై ఉన్నారు. స్తంభాలపై నాట్య భంగిమలు మదాలసిక, నాట్య కత్తెల విగ్రహాలు, సొమ్ముల అలంకరణ త్రిబంగి నాట్య భంగిమలు శిల్పకారుల సమూహితులను చేస్తున్నాయి. దేవాలయంలోని రాతి స్తంభాలపై చెక్కిన నాట్య భంగిమలు మృదంగాది వాక్యములు అనేక రకం లేని వాద్యముల రేఖలు చిత్రించబడి ఉన్నాయి జయాపసేనాన్ని రచించిన నృత్య రత్నావళిలో ఉదయించిన నాట్య శిల్పమంతా రామప్ప గుడిలో తునికి సలాడుతూ ఉంది. దేవాలయం లోపలి భాగంలో స్త్రీలు మధ్యలో వాయిస్తుండగా వివిధ భంగిమలలో నృత్యం చేస్తున్న అనేకమంది ఆటకత్యల శిల్పాలు కనిపిస్తాయి. రామాయణ మహాభారత ఘట్టాలు చాలా అద్భుతంగా చెక్కబడ్డాయి.

**నిర్మాణంలో సాండ్ బాక్స్ టెక్నాలజీ**

దేవాలయం నిర్మాణంలో ఆరోజుల్లోనే సాంకేతికతను జోడించారు. పునాదుల లో సాండ్ బాక్స్ సాంకేతికను ఉపయోగించడం వల్ల ఎనిమిది సంవత్సరాల క్రితం నాటేదైనా నేటికీ భూకంపాలను తట్టుకొని చెక్కుచెదరకుండా నిలబడి ఉంది. కాకతీయ రాజులు రామప్ప దేవాలయం సమీపంలో రామప్ప సరస్సును నిర్మించి ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఆలయ మండపంలో వెలుతురు గర్భాలయంలో కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండడం ఆనాటి సాంకేతిక ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు.

# జనని ఫౌండేషన్ ఔదార్యం

- అనాథ బాలికలకు స్టేషనరీ అందజేత

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
స్థానిక ములుగులోని కేజీబీవీ పాఠశాలలో జనని ఫౌండేషన్, ములుగు వారి సమన్వయంతో 20 మంది అనాథ/సెమీ అనాథ బాలికలకు స్టేషనరీ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమం 14.02.2026న నిర్వహించబడింది.

ఈ సందర్భంగా పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, జ్యామెట్రీ బాక్సులు, కలర్ పెన్నులు, స్కేల్స్ తదితర సామగ్రిని విద్యార్థినులకు పంపిణీ చేశారు.







జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. రాజా మాట్లాడుతూ, ములుగు జిల్లాలోని నిరుపేదలకు తమ సంస్థ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నెలలో 8వ, 9వ, 10వ తరగతి బాలికలకు హైజీన్ కిట్లు అందజేశామని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి సి డి ఓ పి రజిత మేడం చేతుల మీదుగా స్టేషనరీ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఫేర్‌వెల్ డే వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. కేజీబీవీలకు ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనని ఫౌండేషన్ ములుగు వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనని ఫౌండేషన్ సిబ్బంది బిక్షపతి గౌడ్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మంగపేట మండలం మల్లూరులో షార్ట్ సర్క్యూట్ – రూ.1.5 లక్షల నష్టం

**మంగపేట, ఫిబ్రవరి 14డీడీ 9 వార్త**
మల్లూరు కట్ట మైసమ్మ సెంటర్ వద్ద ఉదయం సుమారు 7 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో దుకాణానికి చెందిన నగదు మరియు ఇతర సామగ్రి దగ్ధమై భారీ నష్టం వాటిల్లినట్లు సమాచారం.



బాధితుడు అబ్బు వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం, దుకాణంలో ఉంచిన సుమారు రూ.60,000 నగదు మరియు ఇతర సామాను కలిపి మొత్తం రూ.1,50,000 వరకు నష్టం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

అగ్ని ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూట్ కావచ్చని స్థానికులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న తరువాత స్థానిక ప్రజలు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

ఈ ఘటనపై సంబంధిత అధికారులు పరిశీలించి, బాధితుడికి తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

- ఆలయ కమిటీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు పట్టణ కేంద్రంలోని నగరేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజున మహాశివరాత్రి ఉత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. నగరేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ స్థానిక నగరేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శివపార్వతులకు ప్రత్యేక పూజలు మరియు అభిషేకములు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణంలో జరుపబడున్నారు. జాగరణ చేసే భక్తులకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో హనుమకొండలోని తాండూరు రేణుక శిష్య బృందం చే కూచిపూడి, భరతనాట్యం, కళా ప్రదర్శన పేరణి శివతాండవం నిర్వహించబడును. పొన్నం రాణా ప్రతాప్ చే బిగ్ బాక్సింగ్, బంజారా రమేష్ కళాబృందం చే మిమిక్రీ, ఆర్టిస్ట్ అనుకరణ, దామెర ప్రదీప్ సాగర్ ఆధ్వర్యంలో వినసోంపైన ఆ శివయ్య భక్తి గీతాల తోపాటు స్థానిక కళాకారులచే మరియు విద్యార్థిని, విద్యార్థులచే నృత్య కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే కార్యక్రమాలకు హాజరై భక్తులు హిందూ సాంప్రదాయ దుస్తులను ధరించి రావాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గాదం కుమార్, గంగిశెట్టి శ్రీనివాస్, యాసం రాజ్ కుమార్, నేరెళ్ల శంకర్, జినుకల కృష్ణకర్, నేరెళ్ల శంకర్, అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవి పేటలో శివాలయం పునరుద్ధరణ

- **నేడు మహాశివరాత్రి పూజలు**
- **హాజరుకానున్న మంత్రి సీతక్క**
- **శివరాత్రి పూజా కార్యక్రమాలకు ప్రజలు హాజరు కావాలి**
- **గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో పురాతన శివాలయంను గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ పునరుద్ధరించారు. దేవాలయం పరిసరాలను పరిశుభ్రం చేసి, ఆలయ గోపురాన్ని తీర్చిదిద్దారు. మహాశివరాత్రి ని పురస్కరించుకొని గ్రామ ప్రజల కోసం శివాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. మహాశివరాత్రి పూజా కార్యక్రమాలకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సాయంత్రం 5 గంటలకు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళలందరూ మహాశివరాత్రి వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని గ్రామ సర్పంచి కోరారు.



# లూసిడా హ్యాండ్‌రైటింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయి అవార్డు సాధించిన జనగామ విద్యార్థి

**జనగామ ఫిబ్రవరి 14 (డిడి 9 వార్త )**

జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి మండలం నిడిగొండకు చెందిన St. Peter's Foundation High School విద్యార్థి బిర్రు సునదిత్విక్ రాష్ట్రస్థాయి అవార్డును గెలుచుకుని ప్రతిభ చాటాడు. అక్షర హ్యాండ రైటింగ్ అకాడమి నిర్వహించిన "లూసిడా హ్యాండ్‌రైటింగ్" పోటీల్లో అతను ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యాడు.

అవార్డు ప్రదానోత్సవం 1402 2026 శనివారం రోజున నాంపల్లి లో ఘనంగా జరిగింది. అకాడమీ డైరెక్టర్ మహమ్మద్ మెహరాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదండరామ్ మహమ్మద్ రియాజ్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

విద్యార్థి సాధించిన విజయంపై పాఠశాల డైరెక్టర్ పిన్నింటి ఉపేందర్ రెడ్డి ప్రిన్సిపల్ అపరంజని మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగిందని వారు పేర్కొన్నారు.




# కామ్రేడ్ తాండ్ర కుమార్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నాలుగో వర్ధంతి

- **నిస్వార్థ రాజకీయ నాయకులు ప్రజల తరపున పనిచేసే నాయకులు రావాలి**
- **గుండెబోయిన చంద్రయ్య ఎం సిపిఐయు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో వడ్లూరి వెంకన్న నివాసములు కామ్రేడ్ ఎం సిపిఐయు పార్టీ నేత రాష్ట్ర మాజీ కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర కుమార్ నాలుగో వర్ధంతి రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈరోజు కామ్రేడ్ వడ్లూరి వెంకన్న శాఖ కార్యదర్శి అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది.

మొదట కామ్రేడ్ తాండ్ర కుమార్ గారి రెడీమేడ్ స్తూపం ఏర్పాటు చేసి ఆయన పోటువకు పువ్వులతో నివాళులర్పించినది .ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కామ్రేడ్ తాండ్ర కుమార్ గూడులేని నీడలేని బడుగు బలహీన వర్గాలకు హైదరాబాద్ శేరిలింగంపల్లి మియాపూర్ సికింద్రాబాద్ పేదల కోసం బస్తీలు నిర్మించి వందలాది ఎకరాల భూమి ప్రజలకు దక్కే విధంగా ఆయన పోరాడినాడు. ఈ పోరాటాన్ని అణచటానికి బూర్జ్వా పార్టీలైన టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు ఆయనపై తప్పుడు కేసులు పెట్టి నిర్బంధం జైలు జీవితం గడిపిన మహనీయుడని బూర్జ్వా పార్టీల నిర్బంధాలను లెక్కచేయకుండా కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి నాయకత్వాన సమ సమాజం సోషలిజం కమ్యూనిజం లక్ష్యంగా సిద్ధాంత రాజకీయ అవగాహనతో పోరాడిన **మహా నాయకుడని అన్నారు.**

ఈరోజుల్లో స్వార్థంతో వివిధ పార్టీల్లో పనిచేస్తున్న నాయకులు కోట్లాది రూపాయలు వందలాది ఎకరాలు ప్రజలకు చెందాల్సిన భూమి తమ అధీనంలో ఉంచుకుంటున్నారు. కానీ కామ్రేడ్ తాండ్ర కుమార ప్రజల కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా వందలాది ఎకరాలు ప్రభుత్వ భూమి పేదలకు నివాసాలు ఏర్పాటుచేసిన నాయకుడు నిస్వార్థ పరుడు ప్రజల కోసం పనిచేసిన నాయకుడు అని అన్నారు . మహనీయడు వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ పూల తో నివాళులర్పించినారు . బూర్జవ రాజకీయాలు కమర్షియల్ డబ్బు కోసం సంపాదన కోసం రాజకీయ నాయకులు పుట్టుకొస్తున్నారు. ప్రజాస్వామ్య ప్రజల హక్కుల కోసం పనిచేసే నాయకులు ఈ రోజుల్లో ముందుకు రావడం లేదని ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజల తరపున పనిచేసే పార్టీలు కనిపించే పరిస్థితులు లేవని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు యువత ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని ప్రజలు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి వెంకన్న సభ్యులు అయితే సూరయ్య మిరాల చిన్న సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# రహదారి నిర్మాణానికి అటవీశాఖ అడ్డంకులు

- **అవస్థలు పడుతున్న ప్రయాణికులు – ఏజెన్సీపై నిర్లక్ష్యమా?**

**వాజేడు, ఫిబ్రవరి 14 (డీడీ9 వార్త):**

మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చెరుకూరు-ధర్మవరం గ్రామాల మధ్య సుమారు నాలుగు కిలోమీటర్ల పంచాయతీరాజ్ రహదారి నిర్మాణం నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిధులు మంజూరైనప్పటికీ అటవీశాఖ అనుమతుల పేరుతో పనులు ఆపివేయడం స్థానిక ప్రజల్లో ఆగ్రహానికి కారణమైంది.

అప్పట్లో చెరుకూరు నుండి పేరూరు వరకు సుమారు 8 కిలోమీటర్ల డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా, చెరుకూరు-ధర్మవరం మధ్య నాలుగు కిలోమీటర్ల మేర పనులు నిలిచిపోయాయి. ధర్మవరం నుండి పేరూరు వరకు సాయి దత్త కన్స్ట్రక్షన్ కంపెనీ ఆధ్వర్యంలో నూతన రహదారి నిర్మాణం చేపట్టారు. అయితే మధ్యలోని నాలుగు కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారింది.

ప్రస్తుతం ఆ నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి సుమారు రెండు గంటల సమయం పడుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. గుంతల మధ్య ప్రయాణం చేయాల్సి రావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించడం కూడా కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ స్పందన లేకపోవడం గమనార్హం. అటవీశాఖ అనుమతుల కోసం దరఖాస్తులు చేసినా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని, స్థానిక ములుగు జిల్లా ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ప్రాంత ప్రజలు



ముక్తకంఠంతో కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంపై నిర్లక్ష్యం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# SSC (ఎస్ఎస్సి) పరీక్షల మెటీరియల్ పంపిణీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో, తేది 14022026 రోజున వీ కెన్ డు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్సి పరీక్షల మెటీరియల్" (ప్యాడ్ లు, పెన్నులు, స్కేల్ లు రబ్బర్ లు పెన్సిల్ లు) పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధిక అధ్యక్షత వహించగా జవహర్ నగర్ లో ఎంఈఓ ప్రభాకర్ చేతులమీదుగా అందించారు.

హాజరైన అసోసియేషన్ ప్రతినిధులు నరేష్, అశోక్ కమలాకర్ పిఆర్టియు ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్నామని తెలిపారు. మాట్లాడుతూ,

"విద్యార్థులే దేశ భవిష్యత్తు. వారి భవితను తీర్చిదిద్దడమే మన ప్రధాన కర్తవ్యం" అనే నినాదంతో, చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే అనే లక్ష్యంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమం లతో పాటు గుణాత్మక విద్యాభివృద్ధి, సాధనయే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తున్నదని తెలిపారు.ఈ అవకాశాలను విద్యార్థులు అందిపుచుకొని చదువులో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలని పెదవిద్యార్థులకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.




పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించా లని కోరారు. వెంకటాపూర్ మండలం లోని 5 ఉన్నత పాఠశాలలకు కేజీబీవీ, జవహర్ నగర్ లో కూడా ఈ పరీక్షల మెటీరియల్ ను అందిస్తున్నామని తెలిపారు. ఎంఈఓ ప్రభాకర్ జనగాం బాబురావు. ఫిరోజ్, కిరణ్,మహేష్, కిషోర్, అంబేద్కర్, వేణు, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



## బ్రేకర్లను ఆటోమేషన్ వరంగల్ స్కాడా సిస్టంకు అనుసంధాన

**చింతకాని,ఫిబ్రవరి 14,(డీడీ9 వార్త):**

కొదమూరు సబ్ స్టేషన్ లో గల రెండవ పి టి ఆర్ ను మరియు ఎల్. వి బ్రేకప్ ను డి.ఈఎం ఆర్ టిబద్రుప వార్, డి.ఈఆపరేషన్ మధిర శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో చార్జి చేయడం జరిగింది.అలాగే సబ్ స్టేషన్ లోని అన్ని బ్రేకర్లను ఆటోమేషన్ చేస్తూ వరంగల్ స్కాడా సిస్టంకు అనుసంధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ డిఈ ఆపరేషన్ బోనకల్ ఆనంద్ కుమార్,ఎడిఈ ప్రొటెక్షన్ స్వాతి,ఏఈలు శ్రీధర్,రాజేష్,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళజడ్పీహెచ్ఎస్ వావిలాల.

**పాలకుర్తి ఫిబ్రవరి 14(డిడి 9 వార్త)**




పాలకుర్తి మండలం జ డ్పి హె చ్ ఎ స్ వావిలాల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది .విద్యార్థులే అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఇలబెల్లి విమలమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ముగింపు కార్యక్రమానికిడి డిఈఓ పోతుగంటి నరసయ్య పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి కొనుకటి రాణి అతిథిగా పాల్గొన్నారు. DEO గా అనపర్తి పూజిత, HM గా చిక్కుడు అను, MEO గా సత్తురి యశ్వంత్, ఛాత్రోపాధ్యాయులుగా రాజ్ కుమార్, ఆషారాణి, వైష్ణవి, మిన్ను, వర్షిని, ఆరిఫ్, యశ్వంత్, ఈశ్వర్ ,స్పందన తదితరులు పని చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరప్రసాద్, బాలాజీ, కొండయ్య, నీలకంతం ,సుగుణ దేవి, జ్ఞాన కుమారి, జసింతరాణి, కవిత పాల్గొన్నారు. సర్పంచ్ గారు విద్యార్థులకు బహుమతులు అందజేశారు

## పుల్వామా దాడి ఘటన – దేశాన్ని కలిచివేసిన చీకటి రోజు

**పాలకుర్తి ఫిబ్రవరి 14(డిడి 9 వార్త)**

దేశ చరిత్రలో ఎన్నటికీ మరచిపోలేని విషాద ఘట్టంగా నిలిచింది పుల్వామా దాడి. 2019 ఫిబ్రవరి 14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఆత్మాహుతి ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహాన్ని రేకెత్తించింది ఆ రోజు శ్రీనగర్‌జమ్మూ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) జవాన్ల కాన్వాయ్‌పై పేలుడు పదార్థాలతో నిండిన వాహనాన్ని ఢీకొట్టడంతో భారీ పేలుడు సంభవించింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందారు. పలువురు గాయపడ్డారు.ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం, దుఃఖాన్ని కలిగించింది. వీరజవాన్ల త్యాగం దేశ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది. వారి కుటుంబాల పట్ల దేశం ఎల్లప్పుడూ కృతజ్ఞతాభివందనం తెలియజేస్తుంది. ఈ దాడి బాధ్యతను పాకిస్తాన్‌కు కేంద్రంగా ఉన్న జైష్‌ఇమొహమ్మద్ ఉగ్రవాద సంస్థ స్వీకరించింది. ఘటన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదంపై కఠిన చర్యలు చేపట్టగా, దేశ భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసింది.

# ములుగు మునిసిపల్ చైర్మన్ పదవి ఆశావహులు వీరే

- **నల్లెల స్వాతి భరత్ కుమార్ చింత నిప్పల చంద్రకళ బుచ్చన్న**
- **గుంటోజు పావని నిరంజన్ చారి**
- **యాసం వసంత రవి కుమార్**
- **మున్సిపల్ చైర్మన్ గా నల్లెల స్వాతి ?, వైస్**
- **చైర్మన్ గా చింతనిపుల చంద్రకళలకు వరించనుందా !**
- **సోమవారం వీడనున్న సస్పెన్స్**




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాల్లో నూతనంగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో మున్సిపల్ చైర్మన్ పదవిపై ఆశావహులు పెరిగిపోయారు. ములుగు మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా కాంగ్రెస్ 12 స్థానాలు టిఆర్ఎస్ 5, స్వతంత్రులు 2, బీజేపీ ఒక్క స్థానాన్ని దక్కించుకున్నాయి. ములుగు మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీ మహిళకు కేటాయించడం జరిగింది. ఈ క్రమంలో ములుగు మున్సిపల్ చైర్మన్ పదవి ఎవరికి వరించునో అనే సస్పెన్స్ నెలకొంది. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఎవరి పేరు సూచిస్తే వారు చైర్మన్ పదవి పొందనున్నారు. చైర్మన్ పదవిపై ఎన్నో ఆశలు పెంచుకున్న మాజీ సర్పంచ్ బండారి హరినాధం భార్య, వంగ రవి యాదవ్ భార్యలు ఓటమి పాలు కావడంతో వారు నిరాశనిస్పృహల్లో ఉన్నట్లుగా తెలుస్తుంది. అయితే కాంగ్రెస్ పార్టీకి జిల్లా అధ్యక్ష పదవిలో ఉండి సీతక్కకు కుడి భుజంగా ఉన్న స్వర్గీయ నల్లెల కుమారస్వామి మరణించడంతో ఆ కుటుంబానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనలో మంత్రి సీతక్క ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో 8వ వార్డు నుంచి గెలుపొందిన నల్లెల స్వాతి భరత్ కుమార్, ఆరో వార్డు నుంచి గెలుపొందిన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, నాలుగో వార్డ్ నుంచి గెలిచిన గుంటోజు పావని నిరంజన్, మూడో వార్డు నుంచి గెలుపొందిన యాసం వసంత రవికుమార్ లు పదవి ఆశిస్తున్నట్లుగా తెలుస్తుంది. నలుగురి మధ్య పోటీ గట్టిగా ఉండడంతో ఈ నలుగురు మంత్రి సీతక్క దగ్గరికి పోయి తమకే చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిసింది. ములుగు పట్టణానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు గుంటోజు నరసయ్య కుటుంబానికి చెందిన గుంటూరు పావని నిరంజన్ చారి కుటుంబ సభ్యులు కూడా చైర్మన్ పదవిపై ఆశలు పెంచుకున్నారు. మంత్రి సీతక్కతో ఎన్నో ఏండ్ల రాజకీయ అనుబంధం కలిగి ఉన్న చింత నిప్పుల బిక్షపతి తన సతీమణి చంద్రకళకు చైర్మన్ పదవి ఇవ్వాలని సీతక్కను కోరుతున్నారు. అలాగే మొదటి నుండి సీతక్క వెంటనే యాసం వసంత రవికుమార్ కుటుంబం కూడా చైర్మన్ పదవి కోసం సీతక్కను కోరుతున్నట్లు తెలుస్తుంది. అయితే మంత్రి సీతక్క మదిలో ఏముంది అనేది తెలియాల్సి ఉంది. నలుగురు వార్డ్ కౌన్సిలర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో సీతక్క తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయం కానుంది. చైర్మన్ ఎన్నిక ఫలితం పై సోమవారం వరకు కార్యకర్తలు పార్టీ నాయకులు వేసి చూడాల్సి ఉంటుంది. కాగా ములుగు మున్సిపాలిటీ చైర్మన్ పదవిని నల్లల స్వాతి భరత్ కుమార్ కి ఇచ్చి, మిగతా ముగ్గురు వార్డు సభ్యుల్లో ఒకరికి వైస్ చైర్మన్ ఇస్తారనేది మరో చర్చ కొనసాగుతుంది.

# పస్రా–తాడ్వాయి మధ్య రాత్రి ట్రాఫిక్ జామ్

- **ఇసుక లారీలతో నిలిచిపోయిన వాహనాలు**
- **మేడారం సమ్మక్క-సారక్క జాతర కు కొనసాగుతున్న వేలాది భక్తుల ప్రయాణం**
- **కొండపర్తి–జలగలంచ మధ్య భారీ రద్దీ**
- **సాయంత్రం 6:30 నుంచి 8:00 వరకు నిలిచిన ట్రాఫిక్ జామ్**






**ఏటూరునాగారం క్రైం, ఫిబ్రవరి 14,(డిడి9 వార్త) :**

పస్రా-తాడ్వాయి మధ్య రాత్రి సమయంలో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. దూర ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో వేలాది భక్తులు మేడారం సమ్మక్కసారక్క జాతర కు తరలివస్తుండగా రద్దీ మరింత పెరిగింది. తాడ్వాయి మండల కేంద్రానికి సమీపంలోని కొండపర్తి-జలగలంచ మధ్య ఇసుక లారీలు రోడ్డుపై ఆగిపోవడంతో ఇరువైపులా వాహనాలు, ఆర్టీసీ బస్సులు నిలిచిపోయినట్లు తాడ్వాయి గ్రామస్తులు, యువకులు తెలిపారు. సాయంత్రం 6:30 గంటల నుంచి సుమారు రాత్రి 8:00 గంటల వరకు వాహనాలు కదలకుండా నిలిచిపోయాయి. చీకటి కారణంగా ముందేమి జరుగుతుందో కనిపించక మహిళలు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆకలి, దాహంతో అలమటించిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రధాన హైవేకు పక్కన ప్రత్యామ్నాయ రహదారి లేకపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఇసుక లారీల వల్లే ఈ ఇబ్బందులు తలెత్తాయని ప్రయాణికులు ఆరోపించారు. మేడారం వైపు భక్తుల రాక కొనసాగుతుండటంతో పస్రా నుంచి తాడ్వాయి-చిన్నబోయినపల్లి వరకు రహదారిపై భారీ రద్దీ నెలకొంది. ఎక్కడైనా వాహనం ఆగితే గంటల తరబడి నిలవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించి వాహనాలను క్లియర్ చేశారు. అనంతరం వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.

## తండ్రి స్మారకార్థం శివాలయానికి లైట్లు ఏర్పాటు



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని భూపాల్ నగర్ గ్రామంలో శివాలయానికి తన తండ్రి స్మారక అర్థం కుమారులు సాకేత్ రెడ్డి, అక్షిత్ రెడ్డిలు లైటింగ్ ఏర్పాటు చేసినట్లు వార్డు సభ్యులు గడ్డం భద్రయ్య తెలిపారు. గత కొన్నేళ్లు గా శివరాత్రి రోజు దేవాలయానికి లైట్లు తమ సొంత ఖర్చులతో పెడుతున్నారని వారికి గ్రామస్తుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## పుల్వామా అమరవీరులకు అమరావతి విద్యాలయం హై స్కూల్లో నివాళులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

14న జరిగిన పుల్వామా దాడిలో అమరులైన టి 40 మంది భారత సైనికులను స్మరించుకుంటూ అమరావతి విద్యాలయం హై స్కూల్లో ఘనంగా శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమక్షంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య,డైరెక్టర్లు వీరగని ఆనందం, మూల రాజయ్య, అంతటి సుమలత మాట్లాడుతూ పుల్వామా దాడి దేశాన్ని కలచివేసిన దుర్ఘటనగా నిలిచిందని, దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన సైనికుల త్యాగం ఎప్పటికీ భారత ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. వారి ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తాయని, దేశభక్తి భావనను విద్యార్థులు అలవరచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలు చేశారు. చివరగా అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ పట్టణంలో కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**జనగామ ఫిబ్రవరి14(డిడి9) వార్త**

జనగామ పట్టణ కా(ర్పెంటర్స్ అసోసియేషన్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబచారి మరియు గౌరవాధ్యక్షులు దీగోజు నరసింహ చారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా

బత్తోజు సిద్ధిరాములు చారి, ప్రధాన కార్యదర్శిగా సరబోజు రాజు చారి గౌరవాధ్యక్షులుగా పుత్కనూరి వీరస్వామి చారి ఉపాధ్యక్షులుగా పడకంటి చంద్రమౌళి చారి కోశాధికారిగా కాసోజు సంతోష్ చారి, సహాయ కార్యదర్శి గా ముమ్మాడి. గణేష్ చారి మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోగా వారికి వారి వారి బాధ్యతలను తెలుపుతూ పట్టణ కార్పెంటర్లకు అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి పాటుపడాలని సూచనలు చేసి శుభాకాంక్షలు తెలిపినారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాతెల్లి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల మల్లేశం చారి జిల్లా సహాయ కార్యదర్శి మైలారం చంద్రశేఖర్ చారి మరియు సంఘ పెద్దలు మద్దోజు సిద్దయ్య చారి, పోలోజు బ్రహ్మచారి,పోలోజు. బాస్కర్, మందోజు నరసింహ చారి, వేమూనూరి రాజేద్రప్రసాద్, పోలోజు గోవింద చారి, రమేష్, పోలోజు సిద్దయ్య చారి, పోలోజు బాలకృష్ణ మొదలగు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు

# జనగామ ప్రేరణ తో.... ప్రోత్సాహం

- **విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులు కావాలి**
- **విద్యార్థులు లక్ష్యాలను నిర్ధారించుకొని కష్టపడి చదవాలి**
- **విద్యతో పాటు ఆరోగ్యము ముఖ్యమే.**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ ఫిబ్రవరి14(డిడి9) వార్త**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి... జిల్లా ప్రథమ స్థానం సాధించుటకు విద్యార్థులు మరింత శ్రమించి చదవాలని *జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్*తెలిపారు.

శనివారం దేవరుప్పుల లోని తిరుమల గార్డెన్, మండలంలోని 11 పాఠశాలలకు చెందిన మార్చి 2026 SSC పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల కోసం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రేరణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా *కలెక్టర్ మాట్లాడుతూ...**

విద్యార్థులు విజయోస్తు పుస్తకాలను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని తద్వారా ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత పొందుటకు వీలు కలుగుతుందని సూచించారు

అలాగే గత ఐదు సంవత్సరాల క్రితం 10వ తరగతి ప్రశ్నాపత్రాలను క్షుణ్ణంగా చదివి జవాబులను చదువుతో పాటు వ్రాయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించుటకు దోహదపడుతుందని ఆయన తెలిపారు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. విద్యార్థులు లక్షణాలు నిర్ధారించుకొని పక్కా ప్రణాళికల ను ఎంచుకొని కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి, దృఢసంకల్పంతో అనుకున్న లక్ష్యాలన సాధించాలని తెలిపారు, కృషి, పట్టుదల క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు

విద్యార్దులకు 10వ. తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, వార్షిక పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకుతో ఉత్తీర్ణత సాధించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు జటిలమైన సబ్జెక్టులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక దృష్టి పెట్టి, అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు,

పరీక్షలు అంటే భయం లేకుండా నమ్మకంగా ఉండాలని, చదువుతోపాటు ఆరోగ్యం కూడా ముఖ్యమేనని అందుకు నాణ్యమైన పౌష్టిక ఆహారం తో పాటు సరిపడా నిద్ర కూడా పోవాలని తెలిపారు ,

గత సంవత్సరం జిల్లాలో టాప్ మార్కులతో నిలిచిన టాపర్ లను ప్రేరణగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉత్తమ మార్కులు సాధించాలని... దృఢ సంకల్పంతో నిరంతరం కృషి చేయాలని సూచించారు.

అలాగే గత సంవత్సరము దేవరుప్పుల మండలంలో 546 ఉత్తమ మార్కులతో నిలిచారని, ఈసారి అంతకంటే ఎక్కువ మార్కులు సాధించాలన్నారు,

వార్షిక పరీక్షలు తక్కువ సమయం ఉన్నందున, సమయాన్ని వృదా చేసుకోకుండా, పూర్తి సమయాన్ని చదువుకు కేటాయించాలని తెలిపారు.

అలాగే ప్రతి రోజు చదవడంలో పాటు రాయడం చేయాలని,గత వార్షిక ప్రశ్న పత్రాలు మోడల్ పేపర్లను చవడం వల్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుందని అన్నారు, గణితం వంటి క్లిష్టమైన అభ్యాసాల పట్ల ప్రత్యేక దృష్టిపెట్టి, సబ్జెక్టుపై పట్టు సాధించి, పదే పదే రాయడం చదవడం చేయాలని తెలిపారు ముఖ్యంగా చేతి వ్రాత స్పష్టంగా ఉండేవిదంగా చూసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో విజయం సాధిస్తానని బలంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మండలంలో 10వ. తరగతి విద్యార్థులను ఒక్కొక్కరిగా వారూ ఎంచుకున్న లక్ష్యాలను, ఎన్ని మార్కులు సాధిస్తారు, వారు ఏమి కావాలి అనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఆయన అందించారు విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు తప్పక హాజరుకావాలని తెలిపారు, వివిధ కారణాలతో గైర్హాజరు కావద్దని, ఆలా అయితే సంవత్సరకాలం వృధా అవుతుందని విద్యార్థులకు ఉద్బోధించారు సబ్జెక్టులలో డల్ గా ఉన్న విద్యార్థులను గ్రహించి వారికి ప్రత్యేక తరగతులను వహించి వారికి మెలుకువలు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.యం.ఓ. శ్రీనివాస్, ఎం ఈ ఓ జి కళావతి, మోటివేషన్ స్పీకర్ డా. వి. బ్రహ్మ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ ఈటూరు శ్రీనివాస్ రావు, సర్పంచులు కృష్ణమూర్తి, రవి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ బ్రహ్మోత్సవాలకు సకల సౌకర్యాలు

- **ప్రత్యేక ఆర్టీసీ బస్సులు.**
- **పారిశుద్ధ్యంకు అత్యంత ప్రాధాన్యత.**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**జనగామ ఫిబ్రవరి14(డిడి9) వార్త**

పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా, సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు *జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్*అన్నారు పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 18 వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం, విద్యుత్, పోలీస్, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్, ఇతర అధికారులతో శనివారం దేవస్థానం కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా *కలెక్టర్ మాట్లాడుతూ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల కు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున..అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలన్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భద్రత చర్యలతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అలాగే వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లో నిలిచే విధంగా చూడాలని సూచించారు. బ్రహ్మోత్సవాలు జరిగే ప్రదేశాల్లో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ శాఖ తెలుపగా.. అవసరమైతే అదనంగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని... పారిశుద్ధ కార్మికులకు డ్రెస్ కోడ్ తో పాటు దశల వారీగా విధులు కేటాయించాలని, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వాటి నిర్వహణకు సిబ్బందిని నియమించాలని కలెక్టర్ సూచించారు పరిసర ప్రాంతాల్లో చెత్త బుట్టలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు, వేసవి సమీపిస్తున్నందున భక్తులకు తాగునీరు సమస్యలు ఉత్పన్నం కాకుండా భక్తులకు సరిపడా నాణ్యమైన త్రాగునీరు అందించాలని తెలిపారు అలాగే సమీప వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు బ్రహ్మోత్సవాలకు నిరంతరం విద్యుత్ సరఫరాకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అవసరమైన ప్రదేశాల్లో అదనపు ట్రాన్స్ఫర్లను అమర్చుకోవాలని ఆలయ పరిసరాల్లో, రహదారిలో ఎక్కడైనా విద్యుత్ వైర్లు క్రిందికి ఉంటే వాటిని సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు వైద్య సదుపాయాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వాటిలో తగినన్ని మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వ ఉంచాలని తెలిపారు, అలాగే అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునే విధంగా అంబులెన్స్లను సిద్ధంగా పెట్టాలని సంబంధిత శాఖ కు సూచించారు, తరలివచ్చే భక్తులకు లడ్డు, పులిహోర ప్రసాదాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రసాదాల నాణ్యతను ఫుడ్ ఇన్స్పెక్టర్ ద్వారా పరీక్షించాలని తెలిపారు. భక్తులకు స్వామి వారి దర్శనానికి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను, పోలీస్ ,పారిశుద్ధ్యం శాఖలవారు ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి , కంట్రోల్ రూమ్ ల ఫోన్ నెంబర్లను భక్తులకు కనిపించే విధంగా ప్రదర్శింపచేయాలని, 24 గంటలపాటు పనిచేసే విధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు, బ్రహ్మోత్సవాల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులను జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు భక్తులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియపరిచే విధంగా ఫిర్యాదుల రూమును ఏర్పాటు చేయాలని తెలిపారు దేవస్థానం పరిసరాలలో ఫైర్ ఇంజన్ సిద్ధంగా



ఉంచాలని, పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా ఫాగింగ్ చేయాలని, భక్తుల రవాణా సౌకర్యం కల్పించుటకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు వృద్ధుల సౌకర్యం కోసం వీల్ చైర్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి వారి మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ దేవస్థానం పరిసర ప్రాంతాల్లో క్యూలైన్లను లడ్డు తయారు చేసే రూములను పోలీస్ కంట్రోల్ రూమ్ డిఆర్డిఓ ద్వారా ఏర్పాటు చేసిన వస్తువుల విక్రయ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు ,సలహాలు ఇచ్చారు

# నూతన సిసిరోడ్డు నిర్మాణం..

- పాల్గొన్న విఆర్కే పురం సర్పంచ్ D. రమ్య.
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని వేణు.
- మేడారం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ పాయమరమణ.



**ఫిబ్రవరి 14 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం,విఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ గుడి వద్దనుండి బద్ది శ్రీరామ్మూర్తి ఇంటి వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు,సర్పంచ్ రమ్య,వెంకటాపురం మాజీ జెడ్పిటిసి ప్రస్తుత మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పాయం రమణ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా బాలసాని వేణు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డప్పటినుండి ఏజెన్సీ గ్రామాలలో మట్టి,కంకరతో ఉన్న రహదారులన్నీ సీసీ రోడ్లుగా మారుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రజలకు అందుతున్నాయి కనుకనే మొన్న జరిగినటువంటి మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకోవడం జరిగిందని అన్నారు.రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో కూడా విజయం సాధించి రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిసాన్ సెల్ అధ్యక్షులు జల్లిగంపల కళాధర్ రావు,గాందెర్ల నాగేశ్వరరావు,వార్డు మెంబర్ ఉద్రా రవి ,ఆంజనేయులు,నవీన్,నరసింహారావు, వెంకటేశ్వర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐక్యత ఇచ్చిన ఘన విజయం

- బృందావనం కాలనీ ప్రజల తీర్పు – 49వ డివిజన్‌లో కాంగ్రెస్ ఘన విజయం
- సాగి సంతోష్ కుమార్‌కు స్పష్టమైన మెజార్టీ



**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 14 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్ లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన, బలమైన తీర్పు ఇచ్చారు. ప్రజల ఐక్యత, నమ్మకం ఫలితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాగి సంతోష్ కుమార్ ఘన విజయం సాధించారు. ఈ ఫలితం ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థాన్ని చాటే విధంగా నిలిచింది.

బృందావనం కాలనీ ప్రజలు గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా, కాలనీ అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా తీసుకుని ఓటు హక్కును వినియోగించారు. వ్యక్తిగత లాభనష్టాలను పక్కన పెట్టి, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్న ఆలోచనతో ప్రజలు ఒకే నిర్ణయానికి వచ్చారు. ఈ ఐక్యతే ఈ విజయానికి ప్రధాన బలంగా మారింది.

ఎన్నికల ప్రచార సమయంలో సాగి సంతోష్ కుమార్ కాలనీ అంతటా విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలే తన అజెండా అని స్పష్టంగా తెలిపారు.

గతంలో రెండు సార్లు ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ, రాజకీయంగా వెనక్కి తగ్గకుండా ప్రజల మధ్యే ఉంటూ సమస్యలపై నిరంతరం స్పందించిన పట్టుదలనే ఈ విజయంలో కీలకంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మూడోసారి పోటీ చేసిన ఈ ఎన్నికల్లో ప్రజలు ఆయన సహనం, నిబద్ధతను గుర్తించి పూర్తి మద్దతుతో గెలిపించారు.

నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్‌గా బృందావనం కాలనీతో పాటు పద్మావతి, మార్కండేయ కాలనీల అభివృద్ధికి తక్షణ ప్రాధాన్యం ఇస్తానని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తానని సాగి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ విజయం పూర్తిగా ప్రజలదేనని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

విజయానంతరం బృందావనం కాలనీలో నూతన కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్‌కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నారెడ్ల సదానందం, జనరల్ సెక్రటరీ తోట ప్రవీణ్, ట్రెజరర్ నోముల రమేష్, ఉపాధ్యక్షుడు నారాయణతో పాటు కాలనీ సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట ఇచ్చారు - మాట నిలబెట్టుకున్నారు,

గెలిపిస్తామని చెప్పారు - గెలిపించారు"

అనే మాటలకు ఈ ఫలితం నిజమైన అర్థం చేకూర్చిందని స్థానికులు పేర్కొన్నారు.

# సేజ్ హై స్కూల్‌లో సైన్స్ ఫేర్ ఘనంగా నిర్వహణ

**జనగామ ఫిబ్రవరి 14 (డిడి 9వార్త )**

జనగామ లో ఉన్న సేజ్ హై స్కూల్ ఆధ్వర్యంలో శనివారం సైన్స్ ఫేర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా అందంగా అలంకరించారు. “Learning today, Leading tomorrow” అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ సైన్స్ ప్రాజెక్టులతో అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భాగంగా LLC ప్రోగ్రామ్, స్కిల్ దర్బార్, సైన్స్ ఫేర్ వంటి విభాగాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ మోడల్స్, వినూత్న ఆవిష్కరణలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకున్నాయి. “Innovation begins with curiosity” అనే సందేశంతో పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి రోహన్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు పాఠశాల యాజమాన్యం తెలిపారు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థుల ప్రతిభను వీక్షించి అభినందించారు






# జనగామ అమ్మ క్యాంటీన్

**జనగామ ఫిబ్రవరి14(డిడి9) వార్త**

జనగామఈరోజు అమ్మ ఫౌండేషన్ సికింద్రాబాద్ వాస్తవ్యులు జిట్ట మహేష్ నవనీత వర్షిత్ కృతిక మానవతా దృక్పథంతో జనగామ గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి మహా అన్న ప్రసాద వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు

*ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ ఈరోజు మహా అన్నప్రసాద వితరణ నిరుపేదలకు అందించినందుకు జిట్ట మహేష్ నవనీత కుటుంబ సభ్యులకి అమ్మ ఫౌండేషన్ టీం తరుపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో జనగామ స్టూడియో మిత్రులు శ్రీనివాస్ కనాన్ కన్నా రాజ్ కుమార్ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్ , బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్, , గుర్రం అనిల్ సిద్ధిరాల వెంకట్ కొయ్యడ విశ్వ,, తదితరులు పాల్గొన్నారు

## మేడారంలో కడియం, కౌన్సిలర్ల మొక్కులు!!

- సమ్మక్క-,సాయలమ్మలకు చీరె,,సారె సమర్పన,,,,
- మున్సిపల్ ఎన్నికల్లో గెలిసినందుకు మొక్కులు సమర్పన
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం,,, 13 కౌన్సిలర్లు,,,
- గద్దెలపై కిక్కిరిసినభక్తుల్లో సైతం మొక్కులు,,

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఫిబ్రవరి 14**

మేడారానికి భక్తులరాక ఇంకాకొనసాగుతుంది మహజాతర ముగిసి నెలరోజుల,జులు కావస్తుంది, కొద్ది రోజుల కిందటజరిగిన మున్సిపాలిటి ఎన్నికల్లో కాంగ్రేసుపార్టి కౌన్సిలర్లు ఘనవిజయం సాదించారు స్టేషన్ ఘణపురం నియెజక వర్గంలొ కాంగ్రేసు పార్టి నుంచి పోటిచేసి గెలుపొందిన 13 మంది కౌన్సిలర్లు ,,ఎమ్మెల్యే కడియం శ్రీహరి మేడారాన్ని సం ద ర్శిం చా రు , అ మ్మ వా ర్ల కు చీరె,,సారె పసుపు కుంకుమలు,,తులాబారం తూగారు,,దేవాదాయ అధికారులు ఈ ఓ వీరస్వామి,,సిబ్బంది,, పూజారులు గనస్వాగతం పలికారు, సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు,,గోవిందరాజులకు మొక్కులు సమర్పించారు, అనంతరం మాట్లాడారు అమ్మవార్ల దయవలననె మున్సిపల్ ఎన్నికలలో తమకౌన్సిలర్లు గెలుపొందినట్లు తెలిపారు అందుకనె మేడారాన్ని సందర్సించి మొక్కులిచ్చామని తెలిపారు అమ్మల ఆశీస్సులు ఉన్నట్లు కౌన్సిలర్లు సంతోషం వ్యక్తం చేశారు,,అందుకనె పెద్ద ఎత్తున తరలిరావలసి వచ్చిందన్నారు దేవతలు దృష్టిపెడితె మున్సిపల్ కమీషనర్ కూడా అవుతారన్నారు భక్తులరద్దీ బాగా ఉంది ఇంకాభక్తుల రాక తగ్గలేదు అయినప్పటికి స్టేషన్ గణపురం ఎమ్మెల్యె కడియం దేవతలను దర్సించుకోవడం ప్రాదాన్యతను సంతరించుకుంది

